# కరెంట్ అఫైర్స్

**1.** 2018, జులై 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ రాష్ట్రంలోని మీర్జాపూర్ వద్ద బన్‌సాగర్ నీటిపారుదల ప్రాజెక్టును ప్రారంభించారు? (రూ. 3,500 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షన్నర హెక్టార్లలో పంట సాగువుతుంది)

1) ఉత్తర్ ప్రదేశ్ 2) మధ్యప్రదేశ్ 3) గుజరాత్ 4) రాజస్థాన్

**2.** 2018, జులై 14న కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏ నగరంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద భారతీయ వీసా కేంద్రాన్ని ఆ దేశ హోంశాఖ మంత్రితో కలసి ప్రారంభించారు?

1) కొలంబో 2) ఢాకా 3) ఇస్లామాబాద్ 4) కాఠ్‌మండూ

**3.** పిల్లల ఫేస్‌బుక్ ఖాతాల గురించి తెలుసుకునే హక్కు వారి తల్లిదండ్రులకు ఉంటుందని 2018, జులై 12న ఏ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది? (ఖాతాలు నిర్వహిస్తున్న చిన్నారులు మరణిస్తే వాటిలోని వివరాలు పొందేందుకు తల్లిదండ్రులను అనుమతించొచ్చని తేల్చి చెప్పింది.)

1) అమెరికా 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) బ్రిటన్

**4.** స్వీయ ప్రతిభతో అమెరికాలో అత్యధిక సంపద ఆర్జించిన 60 మంది మహిళల్లో చోటు పొందిన భారతీయ మూలాలున్న మహిళ ఎవరు?

1) జయశ్రీ ఉల్లాల్ 2) నీరజా సేథీ
3) ప్రభా ఉత్కళ్ 4) జయశ్రీ ఉల్లాల్, నీరజా సేథీ

**5.** నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహించారు? (1982లో ఇదే రోజున నాబార్డ్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర కార్యాలయం ముంబయిలో ఉంది.)

1) 2018, జులై 10 2) 2018, జులై 12 3) 2018, జులై 14 4) 2018, జులై 16

**6.** ప్రపంచంలోనే తొలిసారిగా ఓ మానవుడి రంగుల, త్రీడీ ఎక్స్ – రే చిత్రాన్ని ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు తీశారు? (ఈ అధునాతన ఎక్స్ – రేలను తీసేందుకు అవసరమైన సాంకేతికతను ఐరోపాకు చెందిన సెర్న్ పరిశోధన కేంద్రం అందించింది. సంప్రదాయ ఎక్స్ – రే యంత్రాన్ని ఆధారంగా చేసుకుని, పార్టికల్ ట్రాకింగ్ సాంకేతికతను ఉపయోగించి సెర్న్ ఈ కొత్త యంత్రాన్ని అభివృద్ధి చేసింది. ఈ సాంకేతికతను మెడిపిక్స్‌గా పిలుస్తున్నారు.)

1) డెన్మార్క్ 2) న్యూజిలాండ్ 3) స్వీడన్ 4) బ్రిటన్

**7.** 2018, జులై 11న సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ఐక్యరాజ్య సమితిలో అత్యున్నత రాజకీయ వేదికను (HLPF – హై లెవెల్ పొలిటికల్ ఫోరమ్) ఉద్దేశించి ఎవరు ప్రసంగించారు? (భారత్‌లో 2030 నాటికి 40 శాతం జనాభా పట్టణాల్లో నివసిస్తారని, ఈ భారీ డిమాండ్‌ను తట్టుకునేందుకు దేశంలో ఏటా ఒక షికాగో అంత నగరాన్ని నిర్మించాల్సి ఉంటుందని ఆ ప్రసంగంలో అభిప్రాయపడ్డారు).

1) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
2) ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
3) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
4) గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖామంత్రి హరదీప్‌సింగ్ పురి

**8.** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, మానవతావాది, సాధు వాస్వానీ మిషన్ అధిపతి దాదా జేపీ వాస్వానీ (99) 2018, జులై 12న ఎక్కడ మరణించారు? (పాకిస్థాన్‌లోని హైదరాబాద్‌లో 1918, ఆగస్టు 2న సింధీ కుటుంబంలో వాస్వానీ జన్మించారు. వాస్వానీ 150 కి పైగా ఆధ్యాత్మిక పుస్తకాలను (వీటిలో ఇంగ్లిష్‌లో రాసినవి 50) రచించారు. సింధీ భాషలో ఎక్కువగా రచనలు చేశారు. అనేక అంతర్జాతీయ వేదికలపై ప్రసంగించారు. ప్రపంచ శాంతికి కృషి చేసిన వారికి బహుకరించే ప్రతిష్ఠాత్మక యూ థాంట్ శాంతి అవార్డును వాస్వానీ 1998లో గెలుచుకున్నారు).

1) లఖ్‌నవూ 2) అహ్మదాబాద్ 3) ఇండోర్ 4) పుణె

**9.** బాలికలకు చదువు చెప్పించకపోవడం లేదా వారి చదువుకు ఆటంకం కల్పించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏటా ఎంత మేర నష్టం కలుగుతోందని ప్రపంచ బ్యాంక్ నివేదిక వెల్లడించింది? (2018, జులై 12న మలాలా దినోత్సవం సందర్భంగా ప్రపంచ బ్యాంక్ ఈ నివేదికను వెలువరించింది. బాలికా విద్య కోసం ఉద్యమించినందుకు మలాలా యూసఫ్ జాయ్‌పై 2012లో పాకిస్థాన్‌లోని స్వాత్ లోయలో తాలిబన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటన నుంచి క్షేమంగా బయటపడిన మలాలా తన 16వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 2013, జులై 12న ఐరాసలో ప్రసంగించింది. ఈ నేపథ్యంలో ఈ రోజును 'మలాలా దినోత్సవం'గా ఐరాస ప్రకటించింది.)

1) 5 లక్షల కోట్ల డాలర్ల నుంచి 10 లక్షల కోట్ల డాలర్లు

2) 10 లక్షల కోట్ల డాలర్ల నుంచి 20 లక్షల కోట్ల డాలర్లు

3) 15 లక్షల కోట్ల డాలర్ల నుంచి 30 లక్షల కోట్ల డాలర్లు

4) 20 లక్షల కోట్ల డాలర్ల నుంచి 40 లక్షల కోట్ల డాలర్లు

**10.** ప్రపంచంలోనే అత్యంత పొడవైన గోర్లతో గిన్నిస్ రికార్డు సృష్టించిన ఏ నగరానికి చెందిన శ్రీధర్ చిల్లాల్ 2018, జులై 11న తన ఎడమచేతి గోర్లను కత్తిరించుకున్నారు? (82 ఏళ్ల శ్రీధర్ 1952 నుంచి తన ఎడమచేతి గోర్లను కత్తిరించుకోలేదు. వాటి మొత్తం పొడవు 9.096 మీటర్లు ఉంటుందని అంచనా. ఒకే చేతికి అత్యంత పొడవైన గోర్లున్న వ్యక్తిగా 2016లో శ్రీధర్ గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకున్నాడు. శ్రీధర్ గోర్ల కత్తిరింపు కార్యక్రమాన్ని 'రిప్లీస్ బిలీవ్ ఇట్ ఆర్ నాట్' సంస్థ న్యూయార్క్‌లో ఘనంగా నిర్వహించింది. అనంతరం ఆ గోర్లను సంస్థ ప్రదర్శనశాలలో ఉంచారు.)

1) భోపాల్ 2) నాగ్‌పూర్ 3) పుణె 4) పట్నా

**11.** టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం (టాప్స్) పథకం కింద తొలిసారిగా కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఏ జట్టు మొత్తాన్ని చేర్చింది? (ఈ పథకం కింద ఇప్పటివరకు వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులకు మాత్రమే చోటు కల్పించేవారు. తాజా నిర్ణయంతో ఈ జట్టులోని మొత్తం సభ్యులకు ప్రతినెలా రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందనుంది.)

1) భారత పురుషుల హాకీ జట్టు 2) భారత పురుషుల క్రికెట్ జట్టు

3) భారత పురుషుల కబడ్డీ జట్టు 4) భారత మహిళల హాకీ జట్టు

**12.** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఏ రోజు నిర్వహిస్తారు? (2018 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఐరాస విడుదల చేసిన నివేదిక ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 980 కోట్లకు చేరనుంది. 2017 నాటికి మొత్తం ప్రపంచ జనాభా 760 కోట్లు).

1) జులై 11 2) జులై 13 3) జులై 15 4) జులై 17

**13.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన తామ్ లువాంగ్ గుహ ఏ దేశంలో ఉంది? ('వైల్డ్‌బోర్స్' ఫుట్‌బాల్ జట్టుకు చెందిన 12 మంది జూనియర్ క్రీడాకారులు, వారి కోచ్ 18 రోజుల పాటు ఈ గుహలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో విదేశాల నుంచి వచ్చిన గజ ఈతగాళ్లు, ఆ దేశ నౌకాదళానికి చెందిన సుశిక్షిత నౌకాదళ 'సీల్స్' బృందం వీరిని సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు.)

1) ఇండోనేషియా 2) థాయ్‌లాండ్ 3) మలేసియా 4) ఫిలిప్పీన్స్

### సమాధానాలు

1-1; 2-2; 3-3; 4-4; 5-2; 6-2; 7-4; 8-4; 9-3; 10-3; 11-1; 12-1; 13-2.

### ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్

ప్రపంచ బ్యాంక్ 2017 జీడీపీల ఆధారంగా రూపొందించిన జాబితా ప్రకారం ప్రపంచంలోనే ఆరో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. 2.59 లక్షల కోట్ల డాలర్లతో (సుమారు రూ. 176.12 లక్షల కోట్లు) మన దేశం ఆరోస్థానంలో నిలిచింది. 2.58 లక్షల కోట్ల డాలర్ల (సుమారు 175.44 లక్షల కోట్లు) జీడీపీ ఉన్న ఫ్రాన్స్‌ను భారత్ ఏడో స్థానానికి నెట్టింది.

❖ బ్రెగ్జిట్ ప్రభావాన్ని ఎదుర్కొంటున్న యునైటెడ్ కింగ్‌డమ్ 2.62 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో (సుమారు రూ. 178.16 లక్షల కోట్లు) అయిదోస్థానంలో నిలిచింది.

- ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా 19.39 లక్షల కోట్ల డాలర్లతో (సుమారు 1318.52 లక్షల కోట్లు) అమెరికా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. చైనా, జపాన్, జర్మనీ వరుసగా 2, 3, 4 స్థానాలు దక్కించుకున్నాయి. బ్రెజిల్, ఇటలీ, కెనడా వరుసగా 8, 9, 10 స్థానాల్లో నిలిచాయి.
- అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ఈ ఏడాది ఏప్రిల్‌లో వెలువరించిన అంచనాల ప్రకారం భారత జీడీపీ 2.61 లక్షల కోట్ల డాలర్లు కాగా; ఫ్రాన్స్ జీడీపీ 2.58 లక్షల కోట్ల డాలర్లు. బ్రిటన్ జీడీపీ 2.62 లక్షల కోట్ల డాలర్ల వద్దే ఉంది.

## 2018 వింబుల్డన్ విజేతలు

వింబుల్డన్ 2018 మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఏంజెలిక్ కెర్బర్ (జర్మనీ) నెగ్గింది. జులై 14న లండన్‌లో జరిగిన ఫైనల్లో 6 – 3, 6 – 3 వరుస సెట్లతో సెరెనా విలియమ్స్‌పై (అమెరికా) నెగ్గింది.

- ఏంజెలిక్ కెర్బర్‌కు ఇదే తొలి వింబుల్డన్ టైటిల్. కెరీర్ మొత్తం మీద మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 1996లో స్టెఫీగ్రాఫ్ తర్వాత వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్ నెగ్గిన జర్మనీ క్రీడాకారిణిగా కెర్బర్ గుర్తింపు పొందింది.
- 2018 వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా సెర్బియా క్రీడాకారుడు నొవాక్ జకోవిచ్ నిలిచాడు. జులై 15న లండన్‌లో జరిగిన ఫైనల్లో 6 – 2, 6 – 2, 7 – 6 (7 – 3) తో దక్షిణాఫ్రికా ఆటగాడు కెవిన్ ఆండర్సన్‌ను ఓడించాడు.
- జకోవిచ్‌కు ఇది నాలుగో వింబుల్డన్ టైటిల్. కెరీర్ మొత్తం మీద 13వ గ్రాండ్‌స్లామ్ టైటిల్.
- వింబుల్డన్ పురుష, మహిళల టైటిల్స్ విజేతలకు రూ. 20 కోట్ల 40 లక్షల చొప్పున, రన్నరప్‌లకు రూ. 10 కోట్ల 20 లక్షల చొప్పున ప్రైజ్‌మనీ ఇస్తారు.

## ఫుట్‌బాల్ ప్రపంచకప్ విజేత ఫ్రాన్స్

ఫుట్‌బాల్ ప్రపంచ కప్ 2018 విజేతగా ఫ్రాన్స్ నిలిచింది. 2018, జులై 15న మాస్కోలోని లుజ్నికి స్టేడియంలో జరిగిన ఫైనల్లో ఫ్రాన్స్ 4 – 2 తో క్రొయేషియాను చిత్తు చేసింది. ఫ్రాన్స్ ప్రపంచకప్ విజేతగా నిలవడం ఇది రెండోసారి. ఇంతకుముందు 1998లో ప్రపంచకప్ సాధించింది.

- క్రొయేషియా ఆటగాడు మంజుకిచ్ సెల్ఫ్‌గోల్‌తో ఖాతా తెరిచిన ఫ్రాన్స్‌కు గ్రీజ్‌మన్, పోగ్బా, ఎంబపె గోల్స్ అందించారు. ప్రపంచకప్ చరిత్రలో ఫైనల్లో సెల్ఫ్‌గోల్ నమోదు కావడం ఇదే తొలిసారి.
- 1970 తర్వాత ప్రపంచకప్ ఫైనల్లో నాలుగు గోల్స్ కొట్టిన తొలి జట్టుగా ఫ్రాన్స్ రికార్డు సృష్టించింది.
- తాజా టోర్నీలో మొత్తం 169 గోల్స్ నమోదు అయ్యాయి. బెల్జియం అత్యధికంగా 16 గోల్స్ కొట్టింది. మొత్తం 64 మ్యాచ్‌లు జరిగాయి.
- ఈ టోర్నీలో విజేతగా నిలిచిన ఫ్రాన్స్ జట్టుకు హ్యూగో లోరిస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. 1998లో ఫ్రాన్స్ కెప్టెన్‌గా ప్రపంచకప్ అందించిన డిడియర్ డెచాంప్స్ ఇప్పుడు కోచ్‌గా వ్యవహరించాడు. జగాలో (బ్రెజిల్), బెకన్ బాయర్ (జర్మనీ) తర్వాత అటు కెప్టెన్‌గా ఇటు కోచ్‌గా కూడా వరల్డ్‌కప్ సాధించిన మూడో ఆటగాడిగా డిడియర్ డెచాంప్స్ ఘనత సాధించాడు.

**తాజా టోర్నీలో అవార్డులు – విజేతలు**

- గోల్డెన్ బాల్ (బెస్ట్ ప్లేయర్) – మోడ్రిచ్ (క్రొయేషియా)
- గోల్డెన్ బూట్ (టాప్ స్కోరర్) – హ్యారీ కేన్ (ఇంగ్లండ్ 6 గోల్స్)
- గోల్డెన్ గ్లోవ్ (బెస్ట్ గోల్ కీపర్) – కుర్టోయిస్ (బెల్జియం)
- బెస్ట్ యంగ్ ప్లేయర్ – ఎంబపె (ఫ్రాన్స్)
- మ్యాన్ ఆఫ్ ద ఫైనల్ – గ్రీజ్‌మన్ (ఫ్రాన్స్)

## సులభతర వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల హవా

అత్యంత సులభతరమైన వ్యాపార విధానాల ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలు మళ్లీ తమ సత్తా చాటాయి. 2017 సంవత్సరానికి కేంద్ర వాణిజ్యశాఖ పరిధిలోని పారిశ్రామిక ప్రోత్సాహక విభాగం ప్రపంచ బ్యాంక్‌తో కలిసి 2018, జులై 10న ప్రకటించిన ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ నంబర్ 1, తెలంగాణ నంబర్ 2 స్థానాల్లో నిలిచాయి.

- గతేడాది తెలంగాణతో కలసి మొదటి ర్యాంకు పంచుకున్న ఆంధ్రప్రదేశ్ ఈసారి 98.42% మార్కులతో ఒంటరిగానే ఆ స్థానంలో నిలిచింది. 98.33% మార్కులతో తెలంగాణ ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.
- హరియాణా (98.07%), ఝార్ఖండ్ (97.99%), గుజరాత్ (97.96%) వరుసగా 3, 4, 5 ర్యాంకులు పొందాయి.
- ఏపీకీ సంస్కరణల అమలు ఫలితాల్లో 99.73 శాతం, పారిశ్రామికవేత్తల అభిప్రాయాల క్రోడీకరణ కింద 86.50 శాతం స్కోరు లభించింది. ఈ రెండు స్కోర్ల ఆధారంగా ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. సంస్కరణల అమలులో నూరుశాతం స్కోరు సాధించినా, పారిశ్రామికవేత్తల అభిప్రాయాల క్రోడీకరణలో 83.95 శాతం మాత్రమే లభించడంతో తెలంగాణ రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సంస్కరణల అమలులో తెలంగాణతోపాటు ఝార్ఖండ్ 100% మార్కులు సాధించింది.
- మొత్తం 29 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, జాతీయ రాజధాని ప్రాంతం దిల్లీ ర్యాంకుల కోసం పోటీపడ్డాయి. ఇందులో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 9 రాష్ట్రాలను అగ్రగాములుగా ప్రకటించారు.

**అంగారక గ్రహంపై కాలుమోపనున్న 17 ఏళ్ల అమెరికా బాలిక**

★ 17 ఏళ్ల అమెరికా బాలిక అలిస్సా కార్సన్ అంగారక గ్రహంపై కాలుమోపనున్న తొలి వ్యక్తిగా వార్తల్లో నిలిచింది. 2033లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టే మానవసహిత అంగారక మిషన్‌కు అలిస్సా తాజాగా ఎంపికైంది. నాసా వ్యోమగాముల్లో ఈమే అతి పిన్న వయస్కురాలు. లూసియానాకు చెందిన అలిస్సా బ్లూబెర్రీ కోడ్ నేమ్‌తో నాసా శిక్షణ పొందుతోంది.

**రచయిత: సీహెచ్. కృష్ణ ప్రసాద్**

www.eenadupratibha.net